క్లుప్తంగా

సీడీపీ నిధులు మంజూరు



నిజామాబాద్‌నాగారం: నగరంలోని 40వ డివిజన్‌లో మైనార్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 10లక్షల సీడీపీ నిధులను ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా మంజూరు చేశారు. నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే నిధుల మంజూరు పత్రాలను కమిటీ సభ్యులకు అందజేశారు. అలాగే యాదవ సంఘంకు రూ. 10లక్షలు, బాలహనుమాన్ ఆలయ కాంపౌండ్‌కు రూ. 5లక్షలు, దుబ్బలోని మెంగర్తి మున్నూరుకాపు కమ్యూనిటీహాల్‌కు రూ. 10లక్షలు మంజూరు చేశారు. మాజీ మేయర్ సుజాత, మాజీ చైర్మన్ ప్రభాకర్, సుజిత్‌సింగ్‌ఠాకూర్, సూదం రవిచందర్, సత్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సింహ గర్జనను విజయవంతం చేయండి



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లో ఈనెల 10న నిర్వహించనున్న బీసీ సింహగర్జన బహిరంగసభను విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ నాయకుడు విక్రమ్‌గౌడ్ పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం కేర్ డిగ్రీ కళాశాలలో ఆయన కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు చంద్రశేఖర్ గౌడ్, కంకనాల శ్యాం, నరాల సుధాకర్, బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, దేవేందర్, శంకర్, శ్రీలత, కరిపే రవిందర్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో బాలింతల వార్డు



ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో బుధవారం బాలింతలకు ప్రత్యేక వార్డును సూపరింటెండెంట్ ప్రతిమారాజ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలింతలకు ఆస్పత్రిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అలాగే మరొక ప్రత్యేకమైన పోస్ట్ నాటల్ వార్డును రెండో అంతస్తులో ఏర్పాటు చేశామన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

నిజామాబాద్‌అర్బన్: తమను వెంటనే ప్రభుత్వం క్రమబద్ధీకరించాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈమేరకు జిల్లాలోని ఉద్యోగులందరూ బుధవారం పాత కలెక్టరేట్ వద్ద యజ్ఞం చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జేఏసీ జిల్లా నాయకులు మాట్లాడుతూ.. తక్షణమే ప్రభుత్వం తమ సమస్యలపై స్పందించాలన్నారు. నాయకులు రాజుగారు, ప్రసాద్, అంజయ్య, విజయ్, సురేందర్, అంబదాస్ రావు, భూపేందర్ పాల్గొన్నారు.

కళాశాల భూములపై విచారణ చేపట్టాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): చిట్టిమెల హరిప్రసాద్ ఆర్యవైశ్య జూనియర్ కళాశాల భూములపై వెంటనే విచారణ చేపట్టాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం తహసీల్దార్ ఖాజా ఖుద్బుద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ.. కళాశాల ఏర్పాటు కోసం బోర్గాం(పి) వద్ద 4.22 గుంటల భూమిని ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనుగోలు చేశారన్నారు. 1994లో అప్పటి సీఎం కోట్ల విజయభాస్కర్‌రెడ్డి శంకుస్థాపన చేశారని, నేటికీ కళాశాల నిర్మించలేదన్నారు. ఆ భూములను కొంతమంది వ్యక్తులు వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకుని కబ్జా చేశారని, వెంటనే భూములను కాపాడాలని కోరారు. నాయకులు దేవిక, పవన్, సునీల్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌లెన్స్ అవార్డుకు ఎంపిక


గుత్ప ప్రసాద్

మోపాల్(నిజామాబాద్ రూరల్): నగరశివారులోని బోర్గాం(పి) గ్రామానికి చెందిన తెలుగు ఉపాధ్యాయుడు గుత్ప ప్రసాద్ డాక్టర్ అబ్దుల్ కలాం ఎక్స్‌లెన్స్ అవార్డుకు ఎంపికయ్యారు. వరంగల్‌కు చెందిన వెనిశెట్టి జగదీశ్వరయ్య సార్మక సేవా సంస్థ, ఐడీవైఎం అవార్డు ప్రకటించింది. అక్టోబర్ 15న వరంగల్‌లో అవార్డును ప్రదానం చేయనున్నారు.

ముకుందా.. ముకుందా..


ధర్పల్లిలో ఉట్టి కొడుతున్న యువకులు

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో బుధవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థినీవిద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలతో అలరించారు. ముకుందా.. ముకుందా.. కృష్ణ.. అంటూ గోపికల వేషధారణలో బాలికలు నృత్యాలు చేస్తూ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకలలో భాగంగా పాఠశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులు దాండియ ఆడుతూ.. ఉట్టి కొడుతూ సందడి చేశారు. నగరంలోని పెద్ద రాంమందిరం గోశాలలో గోకుల్ గోసేవా సమితి ఆధ్వర్యంలో గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.


నల్లవెల్లి గ్రామంలో..


నగరంలో గోమాతకు పూజలు చేస్తున్న భక్తులు


నగరంలోని సెయింట్ జేవియర్ పాఠశాలలో..


నలంద పాఠశాలలో..


ఆకుల కొండూర్ గ్రామంలో..


కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు


ఫ్యూచర్ లైన్ పాఠశాలలో..


సిరికొండలో ఉట్టి కొడుతున్న చిన్నారులు

నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో రాధాకృష్ణ, గోపికల వేషధారణలో చిన్నారులు



ప్రభుత్వ భూమిని రక్షించాలి

నిజామాబాద్‌నాగారం: నగరంలోని కోజ్జాకాలనీలో ఉన్న ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా రక్షించాలని కాంగ్రెస్ మైనార్టీ జిల్లా నాయకులు సయ్యద్‌ఖైసర్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం పార్టీ నేతలతో కలిసి ఆయన నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మంద మకరందుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. 1993లో కోజ్జాకాలనీలో 14ఎల్‌పీ నంబర్‌తో వెంచర్ ఏర్పాటు చేయగా ప్రభుత్వానికి 2684.88 గజాల భూమి ఉంది. ఈ భూమిని నిబంధనలకు విరుద్ధంగా గత ఎన్నిల సమయంలో హౌసింగ్ సొసైటీకి ఇవ్వడానికి కౌన్సిల్‌లో అక్రమంగా బిల్లు పాస్ చేశారన్నారు. ఈ భూమిని సొమ్ము చేసుకోవాడానికి ప్రయత్నించిన అప్పటి కమిషనర్ జాన్ శాంసన్, మేయర్, డిప్యూటీ మేయర్, సదరు కార్పొరేటర్లపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు.


వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సంక్షిప్తం

క్రీడా పరికరాల అందజేత



సిరికొండ: మండలంలోని కొండాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు బాల్కొండ మండలం చిట్టాపూర్‌కు చెందిన వ్యాపారవేత్త ఏనుగు దయానంద్‌రెడ్డి రూ.50వేల విలువ గల క్రీడా పరికరాలను విరాళంగా అందచేశారు. సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ బూలి చందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

నిజామాబాద్ రూరల్: మండలంలోని గుండారం పాఠశాలలో ఉపాధ్యాయుడు కాసర్ల నరేష్‌రావు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఈసందర్భంగా బుధవారం జీపీ సిబ్బంది ఆయనను సన్మానించారు. విండో చైర్మన్ శ్రీధర్, ఉప సర్పంచ్ శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో..



నిజామాబాద్ సిటీ: నగరంలోని బర్కత్‌పుర రోటరీ క్లబ్ కార్యాలయంలో బుధవారం క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ అధ్యక్షుడు ఇంగురాజేశ్వర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని హరిచరణ్ మార్వాడి పాఠశాలలో బుధవారం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు. పరిషత్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌కు..



నిజామాబాద్‌రూరల్/ఖలీల్‌వాడి: రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశ్వర్‌రావును బుధవారం రూరల్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సన్మానించారు. జిల్లా క్రైస్తవ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. అలాగే బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజేశ్వర్‌రావును సన్మానించారు.

నుడా చైర్మన్‌కు..



నిజామాబాద్‌నాగారం: నగరంలోని నుడా కార్యాలయంలో బుధవారం నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డిని దుబ్బ కెనాల్ గురడి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పసుపు బోర్డు రైతుల విజయం

ఖలీల్‌వాడి: రైతు ఐక్యకార్యాచరణ కమిటీ, రైతు ఐక్యవేదిక కమిటీలు, రైతుల డిమాండ్ మేరకే పసుపు బోర్డు ఏర్పడిందని టీడీపీ నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యాదగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు, పసుపుశుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయడం హర్షించదగినదన్నారు.

విద్యార్థులకు అమృత ఉపన్యాసం

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ (శ్రీ సాయి రాఘవేంద్ర) జూనియర్ కళాశాలలో బుధవారం బెంగళూరుకు చెందిన వ్యక్తిత్వ వికాస నిపుణుడు, ఆధ్యాత్మిక ప్రవచనకర్త రాఘవేంద్ర స్వామిజీ సనాతన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపల్ నాగుల రవీందర్ గౌడ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులు దంతవైద్య పరీక్షలు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మోపాల్ శివారులోని ప్రెసిడెన్సీ ఉన్నత పాఠశాలలో బుధవారం శీను నాయక్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు దంతవైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైనవారికి మందులు అందజేశారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలకేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో బుధవారం మండలంలోని పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులు అందజేశారు. కన్నీరాం, సాయిరెడ్డి, మోహన్‌రెడ్డి, పరుశరాం, గోకుల్‌సింగ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే పిల్లల్లో ఎదుగుదల



నిజామాబాద్‌నాగారం: ప్రతిరోజు పౌష్టికాహారం అందిస్తేనే పిల్లలు ఎదుగుతారని నిజామాబాద్ అర్బన్ సీడీపీవో సౌందర్య అన్నారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని జలాల్‌పూర్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పౌష్టికాహారంపై, ప్రభుత్వ సౌకర్యాలపై అవగాహన కల్పించారు. అనంతరం కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా చిన్నారులతో ఉట్టి కొట్టించారు. సూపర్‌వైజర్ సమీర, అంగన్‌వాడి టీచర్ సవిత పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండలంలో..

డిచ్‌పల్లి మండలం నడిపల్లి తండా అంగన్‌వాడీ కేంద్రంలో సిబ్బంది పోషణ మాసం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బదావత్ ప్రమీల పాల్గొని, మాట్లాడారు.. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యదర్శి జయశ్రీ, అంగన్‌వాడీ టీచర్‌లు పుష్ప, భారతి, సావిత్రి, యశోద, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

ఉదయనిధిపై చర్యలు తీసుకోవాలి



సుభాష్‌నగర్: హిందువుల మనోభావాలు దెబ్బతీసేవిధంగా మాట్లాడిన తమిళనాడు రాష్ట్ర మంత్రి ఉదయనిధి స్టాలిన్‌పై చర్యలు తీసుకోవాలని హిందూ దేవాలయ పరిరక్షణ సమితి అధ్యక్షుడు పటేల్ ప్రసాద్ హెచ్చరించారు. ఈమేరకు బుధవారం సమితి ఆధ్వర్యంలో వారు ఉదయనిధి స్టాలిన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేవలం ఒక వర్గం ఓట్ల కోసం హిందువులను కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. తక్షణమే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, లేకుంటే ఖబడ్దార్ అని హెచ్చరించారు. నాయకులు రామరాజు, మహేష్, బంటి, రాహుల్, శ్రీకాంత్, రాజు, ప్రతాప్, కిరణ్, యోగేష్, సాయిప్రసాద్, అజయ్, శ్రీను, ఆకాష్, పాల్గొన్నారు.

రైల్వేగేట్‌ను వెంటనే తెరిపించాలి



ఖలీల్‌వాడి: ఎంపీ అర్వింద్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా స్పందించి, జిల్లా కేంద్రంలోని లలితా మహల్ థియేటర్ సమీపంలోగల మూసివేసిన రైల్వేగేట్‌ను 24గంటలలో తెరిపించాలని మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ డిమాండ్ చేశారు. రైల్వేగేట్ పరిరక్షణ సమితి సభ్యులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి బుధవారం ఆయన హాజరై మాట్లాడారు. రైల్వేగేటును మూస్తే పాత గంజ్, కొత్త గంజ్‌కు వచ్చే వారికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రజాప్రతినిధులు స్పందించి, తక్షణమే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఏఎన్‌ఎంల సమస్యలను పరిష్కరించాలి

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏఎన్‌ఎంల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం వారు నగరంలో డీఎంహెచ్‌వో సుదర్శనంకు విన్నవించారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య మాట్లాడుతూ.. ఏఎన్‌ఎంలను రెగ్యులరైజేషన్ చేయాలన్నారు. నోటిఫికేషన్ రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం నియమించిన కమిటీ త్వరలో సమస్యలను పరిష్కరించకుంటే మళ్లీ సమ్మెకు దిగుతామని తెలియజేశారు. సభ్యులు భారతమ్మ, మంజుల, కళావతి, శశికళ, రమ పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ సభ్యులు

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌రూరల్: డిచ్‌పల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల (బాలుర) నిజామాబాద్‌లో జెఎల్ ఇంగ్లీష్, టీజీటీ సోషల్, సాఫ్టనర్సు ఖాళీ పోస్టులకు తగిన అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తగిన ధ్రువపత్రాలతో పాఠశాల పనిదినములలో సంప్రదించాలన్నారు. వివరాలకు 9491744748ను సంప్రదించ లన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,850	వెండి (కిలో)	77,000
22 క్యారెట్స్	56,101	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	25	50
బెండకాయ	10	20	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	10	20	దోసకాయ	10	20
దొండకాయ	20	40	ఆలుగడ్డ	17	35
జిల్లేనుకాయ	40	60	గోబిగడ్డ	10	20
కాకరకాయ	20	40	గోబిపువ్వు	20	40
వంకాయ	20	40	బీట్‌రూట్	30	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	20	40
కొత్తిమీర	50	70	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	30	50			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మిస్ శెట్టి మిస్టర్ పొలీశెట్టి -10.30, 1.25, 4.20,7.15,10.15
స్క్రీన్-2	ఖుషి(తెలుగు)- 1.20, 7.30; ది నన్-2(ఇంగ్లీష్)2డీ- 4.35 10.45
స్క్రీన్-3	జవాన్(హిందీ)- 10.10, 1.30,7.40,10.50; జవాన్(తెలుగు)- 4.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	జవాన్(హిందీ)- 11.30,3.05,6.40, 10.15
స్క్రీన్-2	మిస్ శెట్టి మిస్టర్ పొలీశెట్టి -10.00, 1.10, 4.20, 7.30,10.40
స్క్రీన్-3	జవాన్(తెలుగు)- 11.05 9.30; ఖుషి(తెలుగు)- 2.40,6.05
స్క్రీన్-4	జవాన్(హిందీ)- 9.50; ది నన్-2(ఇంగ్లీష్)- 1.25,7.35; జవాన్ - 4.00; ఖుషి -10.10
దేవి	ఖుషి
నటరాజ్	జవాన్(హిందీ)
లలితామహల్	మిస్ శెట్టి మిస్టర్ పొలీశెట్టి
విజయ్	జైలర్